క్లుప్తంగా

జాతీయ జెండాల పంపిణీ



ములుగు రూరల్: సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ ఆధ్వర్యంలో జంగాలపల్లి క్రాస్‌రోడ్డులో ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కమాండెంట్ ఆర్కే పాండా మాట్లాడుతూ.. దేశ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి మువ్వెన్నల జెండాను సగర్వంగా ఎగరవేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ కమాండెంట్ రాజేష్ తివారి, డిప్యూటీ కమాండెంట్ రజిత, ఇన్‌స్పెక్టర్ హనుమంతరావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు..



ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు అచ్చు క్రాంతికుమార్‌రెడ్డి, సతీష్‌రెడ్డి గురువారం స్కూల్ బ్యాగులు, కంపాక్స్‌లు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వెంకటాపురం(కె): పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోడి అశోక్ అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొక్కాల, వీఆర్‌కేపురం, వెంగళరావుపేట పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు తాగేందుకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లిఖార్జున్, రాజు, వంశీ తదితరులు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



ఏటూరునాగారం: కోల్‌కతాలో పీజీ డాక్టర్‌పై లైంగికదాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని గురువారం మండల కేంద్రంలోని వీధుల్లో వైద్యులు ర్యాలీ నిర్వహించారు. దేశంలో మనుషుల ప్రాణాలని కాపాడే డాక్టర్లకు రక్షణ లేదని, ఇటువంటి ఘటనలు జరగకుండా కఠినమైన చట్టాలు ఉండాలని వైద్యులు నాగరాజు, ఉపేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రవితేజ, అభినవ్, భరత్‌రెడ్డి, చరణ్‌దాస్, యోషిత పాల్గొన్నారు.

సన్మానం



కాటారం: మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులకు చేయూతనందిస్తున్న స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు కొట్టె సతీశ్‌ను గురువారం సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సతీశ్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. హెచ్ఎం ఉమారాణి, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: జెండాకు వందనం చేస్తున్న బీజేపీ నాయకులు



భూపాలపల్లి రూరల్: వేడుకల్లో పాల్గొన్న ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు, కండక్టర్లు



మొగుళ్లపల్లి: పాత ఇస్సిపేట గ్రామ పంచాయతీలో..



కాళేశ్వరం గ్రామ పంచాయతీలో..

రెపరెపలాడిన జాతీయ జెండా

78వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, స్వచ్ఛంద సంస్థల, కుల సంఘాల, పలు పార్టీల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



మొగుళ్లపల్లి: పీహెచ్‌సీలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్ నాగరాణి



భూపాలపల్లి రూరల్: జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి రూరల్: క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి రూరల్: జెండా ఎగురవేస్తున్న జెడ్పీసీఈఓ విజయలక్ష్మి



చిట్యాల: జెండా ఎగువేస్తున్న అడిషనల్ డీఆర్‌డీఓ వసుమతి



మొగుళ్లపల్లి: నర్సింగపూర్‌లో..



భూపాలపల్లి రూరల్: జెండాను ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు



రేగొండ: ఎంపీడీఓ కార్యాలయంలో..



టేకుమట్ల: తహసీల్దార్ కార్యాలయంలో..



టేకుమట్ల: ఎంపీడీఓ కార్యాలయంలో..



మహాముత్తారంలో..



మహాముత్తారం: పోలీస్ స్టేషన్‌లో..



కాటారం: ముస్లిం మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో..



మల్హర్: తహసీల్దార్ కార్యాలయంలో..



గణపురం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురువేస్తున్న డీఆర్‌డీఓ నరేశ్



కాటారం: తహసీల్దార్ కార్యాలయంలో..



కాటారం: ఆదర్శ హై స్కూల్‌లో..



చిట్యాల: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ హేమ



మహాముత్తారం: పీఏసీఎస్ కార్యాలయంలో..



తాడిచర్ల జూనియర్ కళాశాలలో..



కాళేశ్వరం: హరితహోటల్‌లో..



కాళేశ్వరం ఆలయ కార్యాలయంలో..

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



టేకుమట్ల: ఆర్థిక సాయం అందిస్తున్న బాల్య మిత్రులు



మహాముత్తారం: నగదు అందజేస్తున్న వైద్యాధికారి

టేకుమట్ల: మండలంలోని వెంకట్రావుపల్లి(బి) గ్రామానికి చెందిన అంకళ్ల దేవేందర్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో దేవేందర్‌కు అతడి బాల్య మిత్రులు గురువారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కొండ రజితరమేశ్, ఆకుల రవి, నారాయణ, శంకర్, కందుల రవి, నేరేళ్ల కృష్ణ, ఆకుల తిరుపతి, కాసగాని రమేష్, కారుపాకల మారయ్య, పెరుమాండ్ల భిక్షపతి, నేరేళ్ల రమేశ్, తదితరులు ఉన్నారు.

మహాముత్తారం: మండలంలోని కొన్ని సంవత్సరాలు రెండవ ఏఎన్ఎంగా విధులు నిర్వహించిన ముత్తక్క కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. దీంతో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, వైద్యాధి కారి సందీప్‌రావు ఆధ్వర్యంలో రూ.20వేల నగదును గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రలో ముత్తక్క కుటుంబ సభ్యులకు అందజేశారు.

చదువులో రాణించాలి



నగదు అందజేస్తున్న దాతలు

శాయంపేట : విద్యార్థులు చదువులో ముందుండి ఉన్నతంగా రాణించాలని పలువురు దాతలు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరంలో పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బాసాని సుదర్శన్ స్మారకార్థం ఆయన సోదరుడు సుబ్రమణ్యం నగదు పురస్కారాలు అందించారు. పదోతరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్.ధనుష్‌కు రూ.5వేలు అందించగా ద్వితీయ స్థానంలో నిలిచిన చరణ్‌కు దిడ్డి సాంబయ్య స్మారకార్థం ఆయన కుమారులు రమేశ్, ప్రభాకర్ రూ.4వేలు నగదు పురస్కారం అందించారు. అలాగే తృతీయ స్థానంలో నిలిచిన హరీశ్‌కు రూ.3వేలు నగదును సామల వీరేశం స్మారకార్థం ఆయన కుమారుడు సామల భిక్షపతి అందించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్షితకు రూ.5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన భానుశ్రీకి రూ. 4వేలు, తృతీయ స్థానంలో నిలిచిన హారికకు రూ.3వేల నగదు పురస్కారాలను అందించారు.

ములుగుపల్లిలో గ్రామసభ



గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

మహాముత్తారం: వికసిత్ భారత్ వికసిత గ్రామ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. పిరమల్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో మోడల్ గ్రామ పంచాయతీగా తయారు చేయుటకు గ్రామసభలో ప్రజలందరికీ విద్యావైద్యం, తాగునీరు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెడికల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ డిస్పెన్సర్ బహూకరణ



మినరల్ వాటర్ డిస్పెన్సర్‌ను అందజేస్తున్న రమేశ్

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలం పెద్దాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన మద్దెల రాములు జ్ఞాపకార్థంగా అతడి కూమారుడు మద్దెల రమేష్ మినరల్ వాటర్ డిస్పెన్సర్‌ను గురువారం బహూకరించాడు. అలాగే సంవత్సర కాలం పాటు విద్యార్థులకు మినరల్ వాటర్ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ గుండగాని స్రవంతి, గౌడ సంఘం ప్రెసిడెంట్ పెరుమండ్ల నవీన్, ఊరుగొండ సుధాకర్, ఊరుగొండ రామకృష్ణ, ముక్కెర రాజు, గట్టు శివశంకర్, గుండగాని తిరుపతి తదితరులు ఉన్నారు.

బోర్డులకే పరిమితం!



రాఘవపట్నంలో చెట్ల మధ్య క్రీడా ప్రాంగణం



మొట్లగూడెం క్రీడా ప్రాంగణం చుట్టూ ఉన్న పెద్ద పెద్ద చెట్లు

- అధ్వానంగా క్రీడా ప్రాంగణాలు
- చెట్లతో నిండిఉన్న మైదానాలు
- పట్టించుకోని అధికారులు

గోవిందరావుపేట: గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారాయి. మండల పరిధిలోని రాఘవపట్నం, మొట్లగూడెంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో కేవలం బోర్డు మాత్రమే కనిపిస్తోంది. క్రీడా ప్రాగణంలో మొత్తం పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో ఆటలు ఆడుకునే విలు లేకుండా పోయింది. పలు గ్రామ పంచాయతీల్లో ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో అందులో ఆటలు ఆడిన దాఖలాలు లేవు. ఒక్కో క్రీడా ప్రాంగణం కోసం గత ప్రభుత్వం రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వెచ్చించింది. క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, ఖోఖో, లాంగ్ జంప్, కబడ్డీ, సింగిల్, డబుల్ బార్లు లాంటి సదుపాయాలతో ఏర్పాటు చేయాలి. కొన్ని క్రీడా ప్రాంగణాలు మాత్రం అలంకరప్రాయంగా బోర్డు మాత్రమే ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల అడవిని కూడా ఎంచుకోని పెద్ద పెద్ద చెట్లు ఉన్న వాటిని తొలగించకుండా బోర్డులు ఏర్పాటు చేసి బిల్లులు తీసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు మాత్రం చోద్యం చూస్తూ కాలం వెల్లదీస్తున్నారని పలువురు వాపోతున్నారు.

పరిమితికి మించి తీసుకెళ్లొద్దు



అవగాహన కల్పిస్తున్న ఎస్సై తాజొద్దీన్

ఏటూరునాగారం: వాహనదారులు పరిమితికి మించి వ్యవసాయ కూలీలను ట్రాలీ ఆటోల్లో తీసుకెళ్లొద్దని ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహించారు. పరిమితికి మించి 20 మంది వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని రామన్నగూడెం రహదారిలో ప్రయాణిస్తున్న వాహనం ఆపి అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణించడం ద్వారా జరిగే నష్టాలు వివరించారు. వాహన యజమానులు డ్రైవర్లు నిబంధనలు పాటించాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.